

# అడల్ట్స్ ఓన్లీ!

మదన్ నరనరాల్లో లావా ప్రవహిస్తున్నట్లు శరీరం వేడెక్కుతోంది. వశం తప్పిన మనస్సు ఏదో కావాలని నసపెడుతోంది.

మదన్ భార్య సుమిత్ర రెండేళ్ళ కొడుకుతో పుట్టింటికి వెళ్ళి పదిరోజులు కావస్తోంది. ఆమె తల్లిదండ్రులు తీర్థయాత్రలకు వెళుతూ సుమిత్రను ఇంటి వద్ద ఉంచిపోయారు. కొడుకును, సుమిత్రను చూడాలని ఉన్నా అత్తవారి ఊరెళ్ళితే-చేతికి అందబోయే వేరుశనగ పంట కాస్తా అడవి పందుల పాలవుతుందని మదన్ భయం.

ఈ పదిరోజుల నుండి వంట మనిషి శాంతమ్మ ఉదయం వచ్చి మదన్‌కి, పాలేరుకు వంట చేసి పెట్టి రాత్రికి ఇంటికి వెళ్ళిపోయేది.

విరహం మదన్‌ని కోరికతో రెచ్చగొడుతోంది.

ఆమె అందాల వీక్షణతో బాగా వేడెక్కి- విస్ఫోటనావస్థకు చేరువలో ఉన్న మదన్ ఏ క్షణంలో అయినా పేలిపోయి లావా ఎగజిమ్మడానికి సిద్ధంగా ఉన్న అగ్నిపర్వతంలా ఉన్నాడు.




# రసరాగిణి

కారుదుంప శ్రీనివాసులు

దుప్పటి భుజాన వేసుకున్న మదన్ ఒక చేతి లో కర్ర పట్టుకొని, మరోచేతిలోని టార్చిలైటుతో పొలంలోని పాక వైపు నడుస్తున్నాడు. అతను తొడుక్కున్న కిర్రుచెప్పుల శబ్దం నిశిరాత్రిలో పడుచు జంట ఒరవడికి తట్టుకోలేని పందిరి మంచం మూలుగు లాగుంది.

ఊరికి కాస్త దూరంగా, జాతీయ రహదారి ప్రక్కనే చిట్టడవి లాంటి ప్రాంతంలోని పొలం మదన్‌ది. అతని పొలం ప్రక్క రైతులకు నీటి వసతి సరిగా లేకపోవడంతో పొలాలన్నీ బీటి క్రింద వదలివేశారు. మరలా వర్షాలు పడి చెరువు నిండేంతవరకు వాళ్ళు పొలం వైపు వెళ్ళరు.

మదన్‌కి మాత్రం బావికి పెట్టిన మోటారు ఉండడంతో వేరుశనగ పంట వేశాడు. చుట్టు ప్రక్కల పొలాలన్నీ ఖాళీగా ఉండడం వలన అడవి పందులు వచ్చిపడి మదన్ వేరుశనగ పంటను నాశనం చేయడం మొదలు పెట్టాయి. వాటి బారినుండి పంటను కాపాడుకోవడానికి మదన్ రాత్రి సమయంలో పాలేరుతో కలిసి పొలంలోనే ఉండాల్సివస్తోంది. ఆరోజు పాలేరు ఎడ్లు తోలుకు రావడానికి ప్రక్క ఊరికి పోయి ఎంతకీ రాకపోయేసరికి, ఒంటరిగానే పొలానికి బయలుదేరాడు.


చుట్టూ గోడలు లాంటి అచ్ఛాదన లేని పాకలో వ్రేలాడే విద్యుత్ బల్బు ఒంటరి నక్షత్రంలా వెలుగును చిమ్ముతూ చీకటిని పాకవైపునకు దూసుకురాకుండా తన కర్తవ్యాన్ని సిన్సియర్‌గా నిర్వర్తిస్తోంది.

టార్చిలైట్ వెలుగులో వేరుశనగ పొలం చుట్టూ తిరిగి చూస్తూ...పాకను సమీపించిన మదన్, లోనికి చూసి ఊహించని పరిణామానికి ఊపిరి ఆగినట్లుగా షాక్‌తో నిలబడిపోయాడు!

ఆ పాకలోని నులకమంచం మీద ఆలవోకగా పడుకొని ఉంది ఓ ఇరవై సంవత్సరాల యువతి. పైట తొలగినా- జాకెట్ వీడని ఆమె కుచద్వయం, కళ్ళాలు లాగిపట్టిన జోడు గుర్రాల్లా పాక పైకప్పు కేసి గుర్రుగా చూస్తున్నాయి. మోకాళ్ళ పైకి ఎగబ్రాకిన చీర, బంగారు రంగులోని బలిసిన పిక్కలను బహిర్గతం చేస్తోంది. ఆమె ముంగురులు ముద్దాడే చెంపలు కెంపులై, పగడాల పెదవులతో పోటీపడుతున్నాయి. లయబద్ధంగా ఊపుతున్న ఆమె పలుచని పాదాలు స్వేచ్ఛకు సంకేతంగా ఆకాశంలో విహరించే విహంగపు రెక్కల్లా సుందరంగా ఉన్నాయి.

మదన్ ఆమెను ఆసాంతం పరికించి చూసినా ఆమె కళ్ళు తెరవలేదు.

ఎవరీమె! ఈ రాత్రి సమయంలో ఇక్కడెందుకుంది? ఈ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో, ఈమెను ఎప్పుడూ చూసిన గుర్తులేదే! అంతరంగంలో ఆలోచిస్తూనే ఆంక్షపెట్టని ఆమె అర్ధనగ్నత్వాన్ని చూస్తున్న




అంతవరకు కళ్ళు మూసుకుని పరధ్యానంగా ఏదో ఆలోచిస్తున్న ఆమె కళ్ళు తెరచే సరికి ఎదురుగా తనకేసి గుడ్లప్పగించి చూస్తూ గుటకలు మ్రింగుతున్న మదన్ కనిపించడంతో ఒక్క ఉదుటున ఉలికిపాటుగా లేచి నిల్చుంది! ఆమె అలా లేచేసరికి అస్తవ్యస్తమైన చీర ముప్పావు వంతు ఊడిపోయి కాళ్ళవద్ద కుప్పగా పడింది.

ఆమె లేవడంతో చైతన్యం సంతరించుకున్న మదన్ ఆదుర్దాగా మాటలు దొరకనివాడిలా ''మీరు... మీరు...'' అరిగిపోయిన రికార్డులా అంటూనే ఓర చూపుతో ఆమెను చూస్తున్నాడు.

ఊడిన చీరను మరచినట్లు, తన చేతుల్ని ఎదకు హత్తుకుంటూ సిగ్గుల మొగ్గలా ముడుచుకుపోయి ''ఈ పాక, పొలం మీవా? ఎవరూ ఇటువైపు రారని ఈ రాత్రికి ఇక్కడ తల దాచుకుందాం అనుకున్నాను'' అంది.

''అసలు మీరు ఎవరు! ఇంత రాత్రి సమయంలో ఒంటరిగా ఎందుకిలా ఉండాల్సి వచ్చింది?'' ఉత్సుకతను ఆపుకోలేక ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

''నా పేరు రాగిణి! మాది వెంకటాచలం. నేను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాను. మా ఇంట్లోవాళ్ళు నాకు ఇష్టం లేని పెండ్లి చేయాలని సంకల్పించారు. నాకు ఇష్టం లేదని ఎంత చెప్పినా వినలేదు. అందుకే నా నగలన్నీ తీసుకుని ఇలా పొలాల్లోకే పారిపోయి వచ్చేశాను. ఇక్కడకు వచ్చేసరికి చీకటి పడింది. ఇక రాత్రికి ఇక్కడే ఉండి ఉదయం లేచి ఎటు వెళ్ళాలో నిర్ణయించుకోవచ్చు అనుకున్నాను. ఈలోగా మీరు...'' అర్ధోక్తిగా చెప్పడం ముగిస్తూ- అప్పుడే స్పురణకు వచ్చినట్లు అటు తిరిగి ఊడిన చీరను కట్టుకోసాగింది.

''నా పేరు మదన్. ఈపొలం, పాక మావే. మీరు నిరభ్యంతరంగా ఉండొచ్చు'' ఆమె బ్యాక్ వేపును తనివితీరా చూస్తూ చెప్పాడు.

చీర కట్టుకోవడం పూర్తయిన రాగిణి మదన్ వైపు తిరిగి ''నాతో తెచ్చిన నగలు, మూటకట్టి పాకచూరులో పెట్టాను'' చెప్పింది-నగలుపెట్టిన వైపునకు చెయ్యిచూపుతూ.

''ఇక్కడకూ ఎవరూ రారు. వాటిని అక్కడే ఉంచండి. మీరు పడుకుంటారా? నేను అలా వేరుశనగా పొలం వైపు వెళ్ళొస్తాను. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా అడవి పందులు పంటను నాశనం చేసేస్తాయి'' చెప్పాడు.

''ఒంటరిగా పడుకుంటే పిచ్చి పిచ్చి ఆలోచనలతో మనసు చిత్రమయ్యేలాగుంది, నేనూ మీతోపాటు వస్తాను. కాస్త రిలీఫ్‌గా ఉంటుంది'' అంది ప్రక్కన విడిచిన చెప్పులేసుకుంటూ.

''సరే అలాగే రండి'' చెప్పి టార్చిలైటు వేస్తూ ఆమెకు త్రోవ చూపుతూ ముందు నడుస్తూనే, ''జాగ్రత్తగా నడవండి గట్టు చాలా సన్నగా ఉంది'' మధ్య మధ్యలో హెచ్చరిస్తున్నాడు.

చీర పైకి ఎత్తిపట్టుకుని ఆ సన్నని గట్టుపై సున్నితంగా అడుగులేస్తూ వయ్యారంగా వెంట నడచి వస్తుంటే, అదృష్టం అవకాశంగా మారి తనకోసం వస్తున్న వనకన్యలా ఉంది అనుకున్నాడు మదన్.

సరాసరి వెళ్ళి వేరుశనగ తోట మధ్యలోని విశాలమైన మెరక ప్రదేశానికి వెళ్ళి కూర్చున్నారు. ఆ దిబ్బమీద ఆకు పచ్చని పరుపు పరచినట్లు పెరిగిన పచ్చిక ఒత్తుగాను, మెత్తగాను ఉంది.

అంతరంగం ఆమెను పొందేందుకు ప్రయత్నించమని ప్రోత్సహిస్తోంది.

సంభాషణ ఎలా మొదలుపెట్టాలో తెలియక, మసక వెన్నెల వెలుగులో ఆమె మోములో ప్రస్ఫుటించని భావాల్ని చదవడానికి ఓరకంట చూస్తూ విఫల ప్రయత్నం చేస్తున్నాడు.

''మీకు పెండ్లి అయ్యిందా?'' మౌనాన్ని ఛేదిస్తూ రాగిణి ప్రశ్న.

''అయ్యింది. ఓ రెండు సంవత్సరాల బాబు కూడా ఉన్నాడు'' మదన్ నిజాన్ని దాచని నిజాయతీ సమాధానం.

ఒకరి ఊపిరి ఒకరికి తగిలేంత దగ్గరగా కూర్చొని ఉండడంతో కోరికతో బుసకొడుతున్న మదన్ శరీరం సన్నగా కంపిస్తుంటే..మాట్లాడేటప్పుడు గొంతు స్వచ్ఛతను కోల్పోతోంది.

''మీ గురించి చెప్పండి'' అన్నాడు.

''ఈ ప్రశాంత సమయంలో నా గురించి చెప్పి నా బాధను మీకు పంచడం నాకిష్టం లేదు. రేపు ఉదయం ఎలాగూ తెలియజేస్తానుగా'' అంది.

హైవేమీద దూసుకుపోయే వాహనాల శబ్దం, అప్పుడప్పుడు నక్కలు వేసే ఊళలు తప్ప మరేమీ వినిపించడం లేదు.

''మీరు కాస్త పైకి లేవండి'' చెప్పి, ఆమె లేవగానే తను తెచ్చిన దుప్పటిని ఆ పచ్చికపై పరచాడు.

''కాసేపు ఇక్కడ పడుకోండి'' చెప్పాడు, టార్చిలైటు వేస్తూ పొలం నలువైపులా పరికించి చూస్తూ.

నిర్మలమైన ఆకాశానికేసి చూస్తూ...తలక్రింద చేతులుంచుకుని పరచిన దుప్పటిపై వెల్లకిలా పడుకుంది. ఒక కాలు మడచి, మరో కాలు జారవిడిచిన భంగిమలో ఆమె కామంతో కసెక్కిన మగవాడిని శృంగారానికి ఆహ్వానిస్తున్న రతీదేవిలా ఉంది.

ఆమెను అలా చూసిన మదన్ ఇక తెగించడానికే సిద్ధపడ్డాడు.

''మీరు చాలా అందంగా ఉన్నారు. నా మనస్సు మీ వైపు లాగుతూ..మీ పొందుకోసం పరితపించిపోతుంది'' సందేహిస్తూనే ట్రాన్స్‌లో మాట్లాడినట్లు కోరికను బయటపెడుతూ ఆమె ప్రక్కగా కూర్చున్నాడు.

''మీకు పెళ్ళి అయ్యిందన్నారు. మిమ్మల్ని చూస్తే మీ భార్య కూడా అందగత్తేనని ఊహించవచ్చు. నాదగ్గర ఉన్నది, మీ భార్య దగ్గర లేనిది ఏమిటి? రెండూ ఒకటే అయినప్పుడు నా పొందుకోసం

## A జోక్స్

**అనుకోవడం**

''నిన్నసాయంత్రం మీ ఆయన నువ్వను కొని నన్ను వాటేసుకొన్నాడే...?''

''అప్పుడు నువ్వేం చేశావ్?''

''కాసేపు నేను కూడా మీ ఆయన్ని మా ఆయనను కున్నాను..అంతే''

-తిప్పన వెంకటేశ్వరరావు (ధర్మవరం)

★★★

**ముద్దు**

''మా డాడీ మా పనిమనిషిని ముద్దు పెట్టుకుంటున్నప్పుడు నేను చూసాను!'' అన్నాడు భంటీ చంటీతో.

''మరీసంగతి మీ మమ్మీకి చెప్పావా?''

''లేదు''

''ఎందుకూ?'' ఆశ్చర్యపోయాడు చంటి.

''ఎందుకంటే, నేను మా పనిమనిషి కూతుర్ని ముద్దు పెట్టుకుంటున్నప్పుడు డాడీ చూసినా, మమ్మీకి చెప్పనన్నాడులే అందుకనీ నేనూ చెప్పను'' తాపీగా అన్నాడు భంటీ.

''ఆ!''

-వై. విజయ్(మదనపల్లి)

ప్రాకులాడడంలో మీ ఆంతర్యం'' వివరణ కోరిన రాగిణి ప్రశ్న.

తను భయపడ్డట్లుగా, కోపాన్ని, అసహ్యాన్ని ప్రదర్శించకుండా తీయని ఆమె వాయిస్‌లోని హస్కీనెస్‌కి ధైర్యం కూడగట్టుకున్న మదన్-

''మీకు స్వీట్స్‌లో ఏ స్వీటంటే ఇష్టం?'' అడిగాడు.

''గులాబ్‌జామ్'' ఎందుకడిగాడో తెలియకపోయినా టక్కున చెప్పింది!

''నాకు మాత్రం కోవా కేక్ అంటే ఇష్టం. చూశావా! స్వీట్స్ అన్నీ తీయగా ఉన్నప్పటికి ఒక్కొక్కరం ఒక్కొక్కదాన్ని ఇష్టపడతాం. ఎందువల్ల అంటే మాత్రం వివరణ చెప్పలేము. ఇదీ అంతే...నేను మీమీద కోరికను పెంచుకోవడానికి, మీ అందంతోపాటు మనల్ని అలరిస్తున్న ఈ ఏకాంతం కావచ్చు'' మదన్ చెప్పిన వివరణకు ముగ్ధురాలైనట్లు ఒక్కసారిగా మదన్ షర్టు పట్టుకుని తనపైకి లాక్కుంది.

ఊహించని సంఘటనకు బ్యాలెన్స్ తప్పిన మదన్ ఆమెపై బలంగా పడిపోయి ఇంకా బలంగా ఆమెను తన బాహువుల్లో బంధించి హృదయానికి హత్తుకున్నాడు. ఊపిరి సలపని అతని బిగికౌగిట్లో ఉక్కిరిబిక్కిరి అయిపోతూనే...తన అధర సుధను ఆదరంగా, అందంగా సమర్పిస్తోంది మదన్‌కి.

మదన్ చేష్టలకి స్థానభ్రంశం చెందిన వలువలు ఒక్కొక్కటే ఆమెను వీడి ఒక ప్రక్కగా చేరి వాళ్ళు రాస్తున్న శృంగార కావ్యానికి స్ఫూర్తి నిస్తున్నట్లుగా ఉన్నాయి.

ఆమె కూడా అతన్ని నగ్నంగా మార్చి విజయపతాకాన్ని ఎగురవేసింది.

బాగా అనుభవమున్న అనాటమిస్టులాగ ఆమె శరీరంలోని ప్రతి అణువును తన చేతులతో తడుముతూ నిశితంగా పరీక్షిస్తున్నట్లున్నాడు మదన్.

కోరికతో పరాకాష్టకు చేరుకున్న రాగిణి హద్దు మీరిన శృంగారాన్ని ముద్దుగా అందుకోమని ఆహ్వానించింది.

మదన్ ఎక్కుపెట్టిన బాణంలా లక్ష్యానికేసి దూసుకుపోయాడు.

మదన్‌లో అణగారిన ఉత్సాహాన్ని ఉసిగొలిపే ప్రయత్నంలో ఆమె ఇంకా నిర్విరామంగా శ్రమిస్తూనే ఉంది.

★★★


చురుక్కుమన్న సూర్యతాపం తట్టి లేపేంతవరకు మెలకువ రాలేదు మదన్‌కి. ''ఎప్పుడూ వేకువనే లేచేవాడిని! ఎందుకిలా జరిగింది?'' అనుకుంటూనే...లేచి కూర్చున్నాడు. తల దిమ్ముగా వుంది. ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా ప్రక్కని చూశాడు. రాగిణి లేదు! 'ఇది అంతా కల కాదు కదా!'' అనుకున్నాడు.

'కాదు' అని అతని నగ్నత్వమే సమాధానం చెబుతున్నట్లుగా వుంది.

దూరంగా పడి ఉన్న లుంగీ అందుకుని చుట్టుకుని లేచి నిల్చుని వేరుశనగ పొలానికేసి చూస్తే ఏముంది? అడవి పందులు విందు భోజనంలా ఆరగించేసినట్లు పీకేయబడ్డ మొక్కలు పొలం మీద చిందరవందరగా పడి ఉన్నాయి.

తన బలహీనత కారణంగా ఇన్నాళ్ళూ కాపాడిన పంట సర్వనాశనం అయిపోయినందుకు బాధతో విలవిలలాడిపోయాడు.

అంత బాధలో కూడా రాగిణి గుర్తుకొస్తూనే ఉంది. 'రాగిణి పాకలో ఉందేమో?' అనుకుంటూ షర్టుతీసి తొడుక్కున్నాడు. దుప్పటి మడచి భుజాన వేసుకుని, చెప్పులు తొడుక్కుని, టార్చిలైటు కర్ర తీసుకుని పందులు తినగా పంట ఏమైనా మిగిలి ఉందా? ఉంటే ఏమాత్రముంటుంది? అని పొలం వైపు చూస్తూ




ఆమె కళ్ళు తెరిచే సరికి ఎదురుగా తనకేసి గుడ్లప్పగించి చూస్తూ గుటకలు మ్రింగుతున్న మదన్ కనిపించడంతో ఒక్క ఉదుటున ఉలికిపాటుగా లేచి నిల్చుంది! ఆమె అలా లేచేసరికి అస్తవ్యస్తమైన చీర ముప్పావు వంతు ఊడిపోయి కాళ్ళవద్ద కుప్పగా పడింది. ఊహించని సంఘటనకు బ్యాలెన్స్ తప్పిన మదన్ ఆమెపై బలంగా పడిపోయి ఇంకా బలంగా ఆమెను తన బాహువుల్లో బంధించి హృదయానికి హత్తుకున్నాడు.

అంచనా వేస్తూనే పాకలోనికి పోయాడు. ఎవ్వరూ లేరు. రాగిణి ఏమైంది? నగలు పెట్టానని ఆమె చూపిన వైపు పాక చూరులో చూశాడు! ఏమీ లేవు. అసలు రాగిణి ఎవరు? ఆమె చెప్పిందంతా నిజమేనా? ఆమె కనిపించకపోయేసరికి సందేహంగానే ఉన్నా-సిగ్గుతో ముఖం చూపలేక వెళ్ళిపోయుంటుందని అనుకుంటూ ఆమె అందించిన అనుభవం తాలూకు అనుభూతుల్ని నెమరువేసుకుంటూ పంట పాడయిందన్న బాధ నుండి ఉపశమనం పొందుతూనే ఇంటిముఖం పట్టాడు.

ఇంటి దగ్గర వంట మనిషి శాంతమ్మ, ప్రక్క ఊరి నుండి ఎడ్లుతోలుకుని ఉదయాన్నే ఇల్లు చేరిన ఓబులేసు ఎదురుచూస్తున్నారు..మదన్‌కోసం.

ఇంటి కాంపౌండ్‌ను సమీపించగానే జేబులో చేయిపెట్టాడు తాళం చెవుల కోసం. లేవు. పొలంలో ఎక్కడయినా పడిపోయాయా? ఇప్పటివరకూ వాటి గుర్తే రానందుకు నొచ్చుకుంటూ..జేబులో మడత పెట్టిన కాగితం చేతికి తగలడంతో తీసి విప్పి, వీధి వాకిట్లోనే నిలబడి చదవడం మొదలుపెట్టాడు!

మదన్‌కి!

మన శరీరాలే ఏకమైనప్పుడు, ఏకవచన సంభోదన తప్పు కాదనుకుంటాను. నేను నీకు రాత్రి అందించిన శృంగార రసానుభవం తప్ప-నా గురించి చెప్పినవన్నీ నిజాలు కావు. నేను చెప్పినవి నిజాలుగా నీవు నమ్మి ఉండకపోతే-నేను ఆశించి వచ్చిన పని నెరవేరేది కాదు. నేను మొదట నీకు చెప్పినట్లుగా కన్యను కాదు-కేవలం నిన్ను మభ్యపెట్టడం కోసమే అలా నాటకమాడాను. నా పొందు నీకు కొత్త అనుభవాన్ని, అనుభూతిని మిగిల్చి ఉండవచ్చు-నాకు మాత్రం వృత్తిరీత్యా అప్పుడప్పుడు నీలాంటి వాళ్ళతో శృంగార కలాపాలు సర్వసాధారణమే, అలా అని నేను వేశ్యగా జీవించడం లేదు.

నేను దొంగల ముఠాలో సభ్యురాలిని. నీ గురించి, మీ ఇంటి పరిసరాల గురించి, మూడు రోజుల పరిశీలన తరువాతే ఈవిధంగా ప్లాను చేసి మీ ఇంటిని దోచుకోవాలనుకున్నాం. ఈరోజు మీ పాలేరు లేకపోవడం మా ప్లానుకు ప్లస్ పాయింటు.

నా పొందుతో నిన్ను అలరింపజేసి, మత్తుజల్లి తాళం చెవు లు చేజిక్కించుకున్న తరువాత, హైవే దగ్గర వేచి ఉన్న నా సహచరులతో కలిసి, మీ ఇంటిని దోచుకుపోతున్నాం. నీవు బాగా ప్రొద్దెక్కేవరకు లేవలేవని తెలుసు. అందుకే తాపీగానే మా కార్యక్రమం ముగించుకుని తాళం చెవులు తలుపునకే ఉంచి వెళుతున్నాం. నీవు ఇల్లు చేరేసరికి మేము ఈ జిల్లా సరిహద్దులు కూడా దాటేసి ఉంటాం. అయినా ఈ ఉత్తరాన్ని చూపి నలుగురికి చాటింపు వేసుకోలేవుగా?

ఇక ఇంట్లోకి వెళ్ళి చూడు. రాత్రి నేను అందించిన సుఖానికి ఖరీదు ఎంతో తెలుస్తుంది. మా ప్లాను ఎప్పుడూ ఫెయిల్ కాలేదు కనుక, ఈ ఉత్తరాన్ని ముందే వ్రాసి ఉంచుకున్నాను.

నీ రసరాగిణి

(నీకు మాత్రమే!ఎందుకంటే నాపేరు రాగిణి కూడా కాదు కనుక!)

మదన్ చేతిలోని ఉత్తరం జారిపోయింది.

★